35 రేకు, ధూళి

ఎండగాని నీడగాని యేమైనఁగాని
కొండలరాయఁడే మాకులదైవము[1] ॥ పల్లవి ॥

తేలుగాని పాముగాని దేవపట్టయినఁగాని
గాలిగాని ధూళిగాని కాని యేమైనా
కాలకూటవిషమైన గక్కునమింగిననాటి-
నీలవర్ణుఁడే మానిజదైవము ॥ ఎండ ॥

చీమగాని దోమగాని చెలఁది యేమైనఁగాని
గాముగాని నాముగాని కాని యేమైనా
పాములనిన్నిటిమింగేబలుతేజిపైనున్న-
ధూమకేతువే మాకు దొరదైవము ॥ ఎండ ॥

పిల్లిగాని నల్లిగాని పిన్నయెలుకైనఁగాని
కల్లగాని పొల్లగాని కాని యేమైనా
బల్లిదుఁడై వేంకటాద్రిపైనున్నయాతఁడే మ-
మ్మెల్లకాలమును నేలేయింటిదైవము ॥ఎండ॥ 214